COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 24 నవంబర్, 2021.**

# వరద బాధితుల సహాయార్థం విరాళాలివ్వండి

భారీ వర్షాలు, ఆ కారణంగా వచ్చిన వరదలవల్ల కడప, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం తదితర జిలాల్లో కనీసం 24 మంది మరణించగా వేలాది ఇళ్లు కూలిపోయాయి. లక్షలాదిమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇళ్లలో సర్వస్వాన్ని కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. లక్షలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. నవంబర్ నెలలో రాయలసీమ ప్రాంతంలో ఇంతటి విపత్తు గత ఆరు దశాబ్దాల్లో ఎన్నడూ జరగలేదు.

ఇప్పటికే సిపియం నేతలు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకుంటున్నారు. నిరాశ్రయులకు భోజన తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. పలు విధాల సహాయపడుతున్నారు.

బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలనీ, ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. తమ విరాళాలను కింది అకౌంటుకు పంపవలసినదిగా కోరుతోంది. రాష్ట్రవ్యాపితంగా వరదబాధితుల సహాయార్థం నగదు, వస్తు రూపంలో విరాళాలు సేకరించవలసిందిగా పార్టీ జిల్లా, మండల, పట్టణ కమిటీలకు విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

A/c No : 62109192143
Name : CPI(M) PEOPLES RELIEF FUND
Bank : SBI
Branch : BESENT ROAD, GOVERNORPET
IFSC : SBIN0020343